క్లుప్తంగా

సాల్వేషన్ ఆర్మీ చర్చి ప్రారంభం



చర్చిని ప్రారంభిస్తున్న దృశ్యం

దెందులూరు: మండలంలోని గండివారిగూడెంలో నిర్మించి సాల్వేషన్ ఆర్మీ చర్చిని స్థానిక కోఆర్ ఆఫీసర్ లెఫ్టినెంట్ సుధీర్ అధ్యక్షతన సాల్వేషన్ ఆర్మీ పెరిటోరియల్ కమాండర్ యాకోబు మసీ, సుమిత్రా మసీ ప్రారంభించారు. సంఘస్తులు, యువత, చిన్నారులు, గ్రామస్తులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. డివిజనల్ కమాండర్ జల్లి మోషే మేరి కుమారి, దెందులూరు కోర్ ఆఫీసర్ రమణయ్య హాజరయ్యారు.

జీసస్ జీవితం ఆదర్శం



పెదవేగి పీహెచ్‌సీలో మాట్లాడుతున్న వైద్యులు

పెదవేగి : జీసస్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పెదవేగి మండలం విజయరాయి పీహెచ్‌సీ వైద్యాధికారిణి ప్రత్యూష అన్నారు. పెదవేగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం స్థానిక డాక్టర్‌లు మాధవి, పూర్ణిమ, మల్లికార్జున్, సీహెచ్‌ఓలు రోజ్ మేరీ, అలివేలు మంగ నేతృత్వంలో సెమీ క్రిస్మస్ వేడుక ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీఓ గంజి రాజ్‌మనోజ్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది సెమీ క్రిస్మస్ వేడుక నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఆత్మీయ విందు ఇచ్చారు. ఫార్మాసిస్ట్ దాని, హెల్త్ అసిస్టెంట్లు మురళి, గోవింద్, విజయ్‌వర్ధన్ పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ పోటీలకు 22 మంది ఎంపిక

దెందులూరు: క్రీడాకారులు నిత్యం సాధన చేస్తూ పట్టుదలతో ముందుకెళ్లాలని గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ నత్తానియేల్ అన్నారు. గురువారం కళాశాలలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఆరు కళాశాలకు చెందిన 100 మంది క్రీడాకారులు సౌత్ ఇండియా యూనివర్శిటీ ఫుట్‌బాల్ పోటీల జట్టు ఎంపిక నిర్వహించారు. ఈ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన ఆరు కళాశాలల నుంచి 22 మందిని ఎంపిక చేశారు. నన్నయ్య విశ్వవిద్యాలయం టీం సెలక్షన్ కమిటీ అబ్జర్వర్‌బాబు, సెలక్షన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జగనన్న పథకాలే రాష్ట్రానికి శ్రీరామరక్ష

ప్రజా ఆశీర్వాద యాత్రలో ఎమ్మెల్యే కొఠారు



మేదినరావుపాలెంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి



ప్రజాప్రతినిధులతో ప్రజా ఆశీర్వాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

దెందులూరు: జగనన్న సంక్షేమ పథకాలే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. గురువారం ప్రజా ఆశీర్వాద పాదయాత్ర దెందులూరు మండలం మేదినరావుపాలెంలో ప్రారంభమైంది. మండలంలోకి ప్రవేశించిన అబ్బయ్యచౌదరికి పార్టీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, సర్పంచ్ ఎం.దుర్గాకుమారి రాజు, పార్టీ గ్రామకమిటీ అధ్యక్షుడు మేడికొండ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ అంగడాల వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ అంగడాల సీతారావమ్మ అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. మేదినరావుపాలెం, కొవ్వలివారిగూడెం, రామారావుగూడెం, శ్రీరామవరం గ్రామాల మీదుగా పాదయాత్ర దెందులూరు గ్రామానికి చేరింది. మేదినరావుపాలెం గ్రామంలో దివంగతనేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కేక్‌ను కట్ చేశారు. రైతు భరోసా కేంద్రాన్ని, గ్రామ సచివాలయం, వైఎస్సార్ హెల్త్ సెంటర్, నాడు – నేడు పథకంలో నిర్మించిన అదనపు తరగతి గదుల భవనాన్ని ప్రారంభించారు. మేధినరావుపాలెం వైఎస్సార్ సర్కిల్ నుంచి చక్రాయగూడెం వరకు నాలుగు మీటర్ల మేర నిర్మించనున్న రోడ్డు నిర్మాణానికి అబ్బయ్య చౌదరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమం, అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన భవిష్యత్తు కోరుకునే గొప్ప మనస్సు ఉన్న నాయకుడన్నారు. తాను దెందులూరు నియోజకవర్గం కన్వీనర్‌గా నియమితులైన తరువాత వైఎస్సార్ సర్కిల్ వద్ద తొలిసారిగా మాట్లాడానని, ఎమ్మెల్యే హోదాలో రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రతిపక్షాలు మోసపూరిత హామీలతో ప్రజల్లోకి వస్తున్నారని, ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. ఒకరు సైకిల్ తొక్కుతానని, ఒకరు బెల్ కొడతానని, ఒకరు సైకిల్‌ను మోస్తానని తానంటే...తానంటూ పోటీపడుతున్నారని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో 50 వేల మెజార్టీ లక్ష్యంగా వైఎస్సార్ సీపీ శ్రేణులు కృషి చేస్తున్నారని చెప్పారు. దెందులూరు గడ్డపై వైఎస్సార్ సీపీ విజయబావుటా ఎగరడం తథ్యమన్నారు. గ్రామంలో సర్పంచ్ చెప్పిన విధంగా డ్రెయినేజీ, రేవు, ఇళ్ల స్థలాలు, కళాశాల విద్యార్థులకు బస్సు, ఇతర సమస్యలపై చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మేధినరావుపాలెంలో పట్టాలు ఇద్దామని ప్రయత్నిస్తే కోర్టుకెళ్లిన హీన చరిత్ర టీడీపీది ఆరోపించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ఎమ్మెల్యేకు దారిపొడవునా పూల వర్షం కురిపించారు. జయహో జగనన్న.. కొఠారు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినదించారు. జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏఎంసీ చైర్మన్ అప్పన్న ప్రసాద్, ఘంటా ప్రసాదరావు, నాయకులు హాజరయ్యారు.

ముండూరులో ప్రజా ఆశీర్వాదంతో యాత్ర



పాఠశాల వద్ద కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే, విద్యార్థులు

పెదవేగి: మండలంలోని ముండూరులో గురువారం ఎనిమిదో రోజు ప్రజా ఆశీర్వాద యాత్ర ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల వద్ద సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పుట్టినరోజు కేక్‌ను కట్ చేశారు. ఆయా ప్రాంతాల్లో సీఎం, ఎమ్మెల్యే ఫొటోలతో కూడిన కేక్‌లను కట్ చేశారు. సర్పంచ్‌లు రాచూరి దేవి బాల, సర్పంచ్ సింహాద్రి బేబీ, సొసైటీ అధ్యక్షులు చెరుకూరి ప్రసాదరావు, పెనుమాక వెంకట సుబ్బారావు, నాయకులు బలుసు శేఖర్, గుత్తా ప్రసాద్, పోలేపల్లి వెంకటరత్నంచౌదరి, ఆళ్ల విజయగోపాల్, బలుసు మునికుమార్ పాల్గొన్నారు.



పేదల విద్యకు అత్యధిక ప్రాధాన్యత



అర్ధవరంలో మాట్లాడుతున్న ఎంపీపీ రాము



విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేసిన ప్రజాప్రతినిధులు

గణపవరం: స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ విద్యకు ఏప్రభుత్వమూ ఇవ్వనంత ప్రాధాన్యత వైఎస్ జగన్ ప్రభుత్వం ఇస్తోందని, పేద పిల్లల విద్య కోసం కోట్ల రూపాయలు వ్యయం చేస్తోందని గణపవరం ఎంపీపీ అర్ధవరం రాము అన్నారు. గురువారం అర్ధవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. కార్యక్రమానికి ఎంఈవో పుచ్చల శేషు అధ్యక్షత వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేయడమే కాక, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో అంగ్లమాధ్యమంలో బోధన, బైజూస్ తరగతులు, టోఫెల్, ఐబీ వంటి వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు దేవారపు సోమలక్ష్మి మాట్లాడుతూ ట్యాబ్‌లను వినియోగించుకుని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలన్నారు. అనంతరం విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా హేపీ బర్త్‌డే జగన్ మామయ్య అంటూ విద్యార్థులు ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ గాతల సుజాత, ఎంపీటీసీ సభ్యుడు సుభాష్ పాల్గొన్నారు.

బువ్వనపల్లిలో.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులను కార్పోరేటు విద్యార్థులకు ధీటుగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ లక్ష్యమని వైఎస్సార్ సీపీ నిడమర్రు మండల బాధ్యుడు పుప్పాల కన్నబాబు అన్నారు. గురువారం సీఎం వైఎస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా బువ్వనపల్లి ప్రీహైస్కూలులో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఎంఈవో కె.రాంబాబు అధ్యక్షతన జరిగిన సభలో కన్నబాబు మాట్లాడుతూ సాంకేతిక విద్యను ప్రాథమిక స్థాయి నుంచే అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. 32 మంది 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిలారి సత్యవతి, మండల ఉపాధ్యక్షుడు సమయం వీరరాఘవులు, ఉప సర్పంచ్ వెల్లంకి నరేష్, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ సంకు సత్యకుమార్, పార్టీ గ్రామ అధ్యక్షుడు కాన్వెంట్ శ్రీను, విద్యాకమిటి ఛైర్మన్ తన్నీడి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం

పెదవేగి : రైతుల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదవేగి మండలం ముండూరులో నాబార్డు, సొసైటీ నిధులు రూ.75 లక్షలతో నిర్మించిన గోడౌన్‌ను ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. రైతుల సౌలభ్యం కోసం ముండూరులో భారీ గోడౌను నిర్మించామని చెప్పారు. గిట్టుబాటు ధర వచ్చేవరకు గోడౌన్లో నిల్వ చేసుకున్న పంటలకు 80శాతం వరకు రుణాన్ని తీసుకునే వెసులుబాటు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూమి కొనుగోలు పథకంలో 1999లో లబ్ధిదారులకు ఇచ్చిన భూములకు సంబంధించి 50 మందికి ఎమ్మెల్యే పట్టాలను అందించారు. తొలుత ముండూరు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రాచూరి దేవిబాల, సొసైటీ అధ్యక్షుడు చెరుకూరి ప్రసాదరావు, సభ్యులు కొలుకులూరి చిననాగేశ్వరరావు, ముత్యాల గణపతి, నాయకులు గుత్తా కృష్ణప్రసాద్, నాగేశ్వరరావు, చక్రాయగూడెం సర్పంచ్ సింహాద్రి బేబీ, సొసైటీ అధ్యక్షుడు పెనుమాక వెంకట సుబ్బారావు, సొసైటీ కార్యదర్శి బీవీఎస్వీ ప్రసాదరావు, ఎస్సీ కార్పొరేషన్ ఏఈఓ కె.సుగుణరాజు, పోలేపల్లి వెంకటరత్నంచౌదరి, తదితరులు పాల్గొన్నారు.


















క్లుప్తంగా

పేదలకు అండగా సీఎం జగన్

భీమడోలు: పేదల పాలిట పెన్నిధి, సీఎం జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సంబరాలు గురువారం అంబరాన్నింటాయి. మండల పరిధిలోని గ్రామాల్లో సీఎం జన్మదినోత్సవాన్ని పండుగ వాతావరణం జరుపుకున్నారు. కేక్ కట్ చేశారు. హ్యాపీ బర్త్‌డే జగన్ సార్ అంటూ నినదించారు. దేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేని సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేసి అందరి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. పోలసానిపల్లిలో జెండాను ఆవిష్కరించారు. ఎంపీటీసీ దేవి కేకు కట్ చేశారు. జగనన్న సంక్షేమ పాల నను ఎంపీటీసీ అంబటి దేవి వివరించారు. ఇదే గ్రామానికి చెందిన అంబటి సురేంద్రనాథ్, నందిగం చైతన్య, గంజి ఫణీంద్రలు చేబ్రోలు రక్తదానం చేశారు. వారిని నాయకులు అభినందించారు. ఎస్సీ సెల్ జిల్లా జాయింట్ కార్యదర్శి అంబటి నాగేంద్ర ప్రసాద్, పార్టీ గ్రామ అధ్యక్షుడు చెరుకూరి మధు, కాలి రవి పాల్గొన్నారు.

జననేతకు వెల్లువెత్తిన జనాభిమానం

సంబరంలా జన్మదిన వేడుకలు

ఉంగుటూరు: పేదల ప్రభుత్వం కావాలో, పెత్తందార్ల ప్రభుత్వం కావాలో ఆలోచించాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. చేబ్రోలులో సీఎం వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలు గురువారం నిర్వహించారు. సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం ప్రారంభించారు. సీసీ రహదారిని ప్రారంభించారు. వాటర్ ట్యాంకుకు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వాసుబాబు మాట్లాడుతూ వైఎస్ జగన్ పాలనలో రాష్ట్రంలోని అన్ని రంగాలకు అభివృద్ధి చేయడంతో పాటు అన్ని వర్గాల ప్రజలను వైఎస్ జగన్ ప్రభుత్వం ఆదుకుంటోందన్నారు. చంద్రబాబు ఇచ్చే హామీలన్నీ తన 14 ఏళ్ల పాలనలో ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఎల్లోమీడియాకి జగన్ చేసే అభివృద్ధి, సంక్షేమ కనపడదని విమర్శించారు. సీఎంకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రక్తదానం చేసిన యువకులు, పారిశుధ్య కార్మికులకు దుస్తులను పంచిన ఆకలరాజును వాసుబాబు అభినందించారు. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు పంచారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాలుగు మండలాల అధ్యక్షులు మరడ మంగరావు, సంకు సత్యకుమార్, రాయపాటి శ్రీనివాసరావు, దండు రాము, జెడ్పీటీసీ సభ్యులు కొరిపల్లి జయలక్ష్మి, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు పాపారావు బాబ్జి, చేబ్రోల సర్పంచ్ లక్ష్మీ సునీత, ఎంపీటీసీ సభ్యులు రాయి లక్ష్మీ, మనసాల నాగమణి, కో-ఆప్షన్ సభ్యుడు షాజహన్, నాయకులు కరణం బుజ్జి పాల్గొన్నారు. గొల్లగూడెంలో నాయకులు జగన్ పుట్టినరోజు నిర్వహించారు. మలకలపల్లి నాగు, దాసరి సత్యనారాయణ, ఈదల రమేష్, నల్లమాడు సర్పంచి గౌతురాము, గౌతు శ్రీను, ఎంపీటీసీ గౌతు శ్రీను పాల్గొన్నారు.



చేబ్రోలులో నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు



పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్



సరిపల్లె సచివాలయం వద్ద కేకు కట్ చేస్తున్న దృశ్యం

గణపవరం: పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సంక్షేమ సారథిగా నిలిచారని మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షురాలు చనుమూరి దుర్గాభవాని అన్నారు. గురువారం సరిపల్లె గ్రామ సచివాలయం వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బందితో కలసి సందర్భంగా కేకు కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన జగన్ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు దగ్గు నాగేంద్ర, నాయకులు తెనాలి సునీల్, చనుమూరి శివ, గ్రామ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ట్యాబ్‌లు పంపిణీ చేసిన జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ

పెదపాడు : ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఉమ్మడి జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. పెదపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ట్యాబ్‌లను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పద్మశ్రీ మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో 17,510 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు అందిస్తున్నట్టు చెప్పారు. పెదపాడు మండలంలో 614 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు అందిస్తున్నట్టు తెలిపారు. తొలివిడత 290 ట్యాబ్‌లలో పెదపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 126 ట్యాబ్‌లు అందించామని చెప్పారు. బైజూస్ కంటెంట్‌తో ఉన్న ఈ ట్యాబు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులే రాష్ట్రాభివృద్ధికి బాటలు వేస్తారని నమ్మి, వారి బంగారు భవిష్యత్‌కు రూ.వేల కోట్లు వెచ్చిస్తోన్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని పద్మశ్రీ కొనియాడారు. అనంతరం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. విద్యార్థులంతా జగన్ మామకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బత్తుల రత్నకుమారి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు, నర్సాపురం నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు, సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, వైస్ ఎంపీపీ రెడ్డి స్వర్ణకుమారి, ఎంపీటీసీలు కర్రె మరియమ్మ, మారుమూడి కృపామణి, నాయుడుగూడెం సర్పంచ్ సిద్దాబత్తిన జోజమ్మ, నాయకులు కొత్తూరు విమలారావు, కట్టినేని తులసీరామ్ తహసీల్దార్ జి.విజయకుమార్ రాజు, ఎంఈఓ సబ్బితి నర్సింహమూర్తి, ఎంఈఓ-2 డీవీ రమణ, ప్రధానోపాధ్యాయుడు పి.వెంకటేశ్వరరావు, పీఎంసీ చైర్మన్ ఉదయరాజు పాల్గొన్నారు.




పెదపాడు హైస్కూల్‌లో ట్యాబ్‌లు తీసుకున్న విద్యార్థులతో జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ, ఎంపీపీ, తదితరులు

నేడు విద్యుత్ సరఫరాకు ఆటంకం

ఉంగుటూరు: చేబ్రోలు సబ్‌స్టేషన్‌లో బ్రేకర్ ఏర్పాటు నిమిత్తం శుక్రవారం ఉదయం 8గంటలనుంచి మధ్యాహ్నం 2గంటలు వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని ట్రాన్స్‌కో ఈఈ ఇ.నటరాజన్ తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

క్రీస్తు జననం.. విశ్వానికి పర్వదినం

పెదవేగి : మానవాళి పాప పరిహారార్థమే క్రీస్తు భూలోకంలో జన్మించారని ఏలూరు మేత్రాసన పీఠాధిపతులు మోస్ట్ రెవరెండ్ బిషప్ పొలిమేర జయరావు అన్నారు. పెదవేగి మండలం దుగ్గిరాల సెయింట్ జోసెఫ్ దంత కళాశాల్లో గురువారం సెమీ క్రిస్మస్ వేడుక ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ మోస్ట్ రెవరెండ్ బిషప్ జయరావు పొలిమేర అధ్యక్షతన, కళాశాల కరస్పాండెంట్, సెక్రెటరీ ఫాదర్ జి.మోజెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ వేడుకలో కళాశాల విద్యార్థులు క్రీస్తు జన్మదినోత్సవాన్ని నాట్య రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా బిషప్ జయరావు మాట్లాడుతూ క్రీస్తు జన్మదినాన్ని విద్యార్థులకు వివరించారు. కళాశాల నర్సింగ్ కళాశాల్లో సెమీ క్రిస్మస్ వేడుకలను బిషప్ అధ్యక్షతన కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ పి.జాకోబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఫాదర్స్ బాబు జార్జ్, బి.రాజు, ఇమ్మానియేల్, ఐ.మైకేల్, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ స్లీవరాజు, కళాశాల అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ ఫెలిక్స్, కళాశాల అధ్యాపకులు కన్యస్త్రీలు, విద్యార్థులు పాల్గొన్నారు.



క్రీస్తు జననాన్ని నాట్యరూపంలో ప్రదర్శిస్తున్న విద్యార్థులు

రగ్గుల పంపిణీ



రగ్గులు అందిస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు

భీమడోలు: హెల్పింగ్ హ్యాండ్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం రాత్రి భీమడోలు రహదారులపై, బస్టాండ్లు, రైల్వేస్టేషన్‌లో అభాగ్యులకు రగ్గులు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు త్రినాథ్, నాగు, శేఖర్, లీలాకృష్ణ, రాము, వాసు, నాని, సత్యకృష్ణ, రషీద్, తేజ పాల్గొన్నారు.

చదువుతోనే బడుగుల జీవితాల్లో వెలుగులు

భీమడోలు: బడుగుల చదువులకు బంగారు బాటలు వేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిలో నిలిచిపోతారని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. భీమడోలు జెడ్పీ ఉన్నత పాఠశాలలో సీఎం వైఎస్ జగన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ బడుల్లో చదువుకునే 8వ తరగతి విద్యార్థులకు డిజిటల్ విద్యలో భాగంగా గురువారం 290 మందికి బైజూస్ కంటెంట్ కలిగిన ట్యాబులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా సంస్కరణలకు పెద్దపీట వేసి, దేశ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా సర్కారీ బడుల రూపురేఖలను ప్రైవేటుకు దీటుగా మార్చిన మహోన్నత వ్యక్తి అన్నారు.



భీమడోలులో విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

విద్యార్థులపై పైసా భారం పడకుండా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని విద్యార్థులు ప్రపంచ దేశాల్లో రాణించాలన్న సంకల్పంతో 8వ తరగతి నుంచి డిజిటల్ విద్యను అందుబాటులోకి తెచ్చారన్నారు. దీంతో విద్యా సంస్కరణల విప్లవానికి మరో అడుగు ముందుకేశారన్నారు. తద్వారా విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో రాణిస్తారన్నారు. డిజిటల్ విద్యను అభ్యసించడం ద్వారా విద్యార్థుల్లో మరింత జిజ్ఞాస పెరిగి హాజరు శాతం పెరుగుతుందన్నారు. తద్వారా కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఎన్ఐటీ, ఐఐటీల్లో సీట్లు సాధించి తమ బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకునేందుకు బైజూస్ కంటెంట్ దోహద పడుతుందన్నారు. జగనన్న ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలన్నారు. మండలానికి అమ్మఒడి పథకం గత ఏడాది 5488 మంది విద్యార్థులకు రూ.8.22కోట్లు అందించడం జరిగిందన్నారు. ప్రతిపక్షాలు చేసే తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దన్నారు. తొలుత చిన్నారులు ప్రదర్శింపబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, ఎంఈవోలు ఈదుపల్లి శ్రీనివాసరావు, అయినపర్తి భాస్కర్‌కుమార్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి, తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ, హెచ్‌ఎం బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న గాత్ర కచేరి

గణపవరం: గణపవరంలోని శ్రీసద్గురు త్యాగరాజస్వామి వారి 36వ సంగీత ఆరాధనోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి త్యాగరాజ కళాక్షేత్రంలో గాత్రకచేరి నిర్వహించారు. శ్రీమాతా అన్నపూర్ణేశ్వరి ట్రస్టు, క్రొవ్విడి నాగేంద్రప్రసాద్‌ల సహకారంతో ఈకార్యక్రమం ఏర్పాటు చేసినట్లు త్యాగరాజకళా క్షేత్రం వ్యవస్థాపకులు మాదేటి సురేష్ కుమార్‌శ్రేష్టి తెలిపారు. గాత్రం జి.అరుణ, వయోలిన్ సరస్వతుల పార్ధివ, మృదంగం సరస్వతుల హనుమంతరావు అందించారు. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ ఉదయం గ్రామంలో నగర సంకీర్తన, సాయంత్రం త్యాగరాజ కళాక్షేత్రంలో గాత్ర కచేరిలు, సంగీత కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.



త్యాగరాజ భవనంలో నిర్వహిస్తున్న గాత్ర కచేరి

దుస్తులు, పుస్తకాల పంపిణీ

దెందులూరు: విద్యార్థులు ఆధ్యాత్మిక చింతన, సేవా గుణం కలిగి ఉండాలని స్థానిక ఆర్‌సీఎం చర్చి ఫాదర్ అమ్మన్‌రాజా అన్నారు. క్రిస్మస్ సందర్భంగా గురువారం చర్చిలో చిన్నారులు, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, దుస్తులు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఏటా వృద్ధులకు, చిన్నారులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని అమ్మన్‌రాజా తెలిపారు. ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

అన్ని వర్గాలకూ అండగా వైఎస్సార్ సీపీ



సంక్షేమ బోర్డును ఆవిష్కరించిన ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి

పెదవేగి : ప్రతి గడపకూ సంక్షేమం, అభివృద్ధిని అందించి అండగా నిలిచామని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. గురువారం పెదవేగి మండలం మూండూరు గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ జగనన్న పాలనలో జరిగిన మంచిని ప్రజలకు వివస్తున్నట్టు చెప్పారు. 2019లో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చారని వివరించారు. మళ్లీ జగనన్నని సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని ఎమ్మెల్యే అన్నారు. తొలుత పంచాయతీ ఆవరణలో సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాచూరి దేవిబాల, పార్టీ మండల అధ్యక్షుడు జానంపేట బాబు, ముండూరు సొసైటీ చైర్‌పర్సన్ చెరుకూరి ప్రసాద్, గుత్తా ప్రసాద్, నాయకులు బలుసు శేఖర్, ఆళ్ల విజయగోపాల్, బలుసు మునికుమార్, పోలేపల్లి రత్తయ్యచౌదరి, ఈఓఆర్డీ శ్రీనివాసులు, మేడికొండ కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి జగనన్న కృషి

భీమడోలు: దివ్యాంగుల సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని పలువురు వక్తలు అన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్ ఆర్థిక సాయంతో గురువారం భీమడోలులోని భవిత కేంద్రంలోని ప్రత్యేకావసరాల గల విద్యార్థులకు స్వెటర్లను అందించారు. దివ్యాంగుల సమక్షంలో కేక్ కట్ చేశారు. సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, రావిపాటి సత్యశ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకంలో కుటుంబానికి వైద్య ఖర్చుల కింద రూ.2లక్షల నుంచి రూ.25లక్షలకు పెంచిందన్నారు. తద్వారా దివ్యాంగులకు రూ.10లక్షల వరకు అవసరమైన వైద్యం అందించి సకలాంగులుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఎంఈవో–2 అయినపర్తి భాస్కర్‌కుమార్ మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రత్యేక విద్యను అందించేందుకు ట్యాబ్‌లను అందించడం జరిగిందన్నారు. తొలుత విద్యార్థులు జగన్ మామయ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు. మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దాల అప్పారావు, రామిశెట్టి శ్రీనివాసరావు, సచివాలయ కన్వీనర్ ఆల్తి సురేష్, ఎంపీటీసీ గంటా శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ భాస్కరరావు పాల్గొన్నారు.

బువ్వనపల్లిలో..



బువ్వనపల్లి జగన్న కాలనీలో జగన్ జన్మదిన వేడుకల్లో లబ్ధిదారులు

నిడమర్రు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు మండల వ్యాప్తంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని జగనన్న ఇళ్ల లబ్ధిదారులు, గ్రామ సచివాలయాల సిబ్బంది జగన్ బర్త్‌డే కేకులు కట్ చేసి సంబరాలు చేసుకుని, ముఖ్యమంత్రి జగన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొని మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని చూడాలని ఆకాంక్షించారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ కోడే కాశి, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, స్టేట్ యూత్ కమిటీ జాయింట్ సెక్రటరీ సంకు నాగేషు, సర్పంచ్‌లు కిలారి సత్యవతి రవిబాబు, ముగ్గళ్ల యాకోబు, గ్రామ పార్టీ అధ్యక్షులు కాన్వెంట్ శ్రీను, కోడూరి రాంబాబు, సంకు తాతాజీ, బుసాల గణపతి, గొట్టుముక్కల విశ్వనాధరాజు, పసుపులేటి గణపతి, సత్తి రెడ్డి, పొల్నాటి ధనరాజు, వేపకాయల నాగరాజు, సమయం సత్యనారాయణ, చీకట్ల కృష్ణ, యర్రా నాని, వేగేశ్న సుబ్బరాజు తదితరులున్నారు.